నేటి 'ప్రజావాణి' రద్దు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 9 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గమ నించి దరఖాస్తులతో కార్యాలయానికి రావ ద్దని సూచించారు.

మంద కృష్ణ మాదిగను సత్కరిస్తున్న తొర్రూరు ఎంఈఎఫ్ నాయకులు

మంద కృష్ణ మాదిగకు సన్మానం

తొర్రూరు, ఫిబ్రవరి 9: తొర్రూరు డివి జన్ ఎంఈఎఫ్ నాయకులు ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన హైదరాబాద్‌లో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య, తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, నాయకులు కుంట కొమ్ము భిక్ష పతి, తాటికాయల సురేందర్, నెమ్మది రాంబాబు, శంకర్, గుండాల రంజిత్, ఎర్ర వెంకన్న పాల్గొన్నారు.

రైల్వే కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 9: కాజీపేట కేంద్రంగా రైల్వే కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్ అహ్మద్ ఆదివారం ఓ ప్రక టనలో డిమాండ్ చేశారు. తెలంగాణలోని రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోం దని ఆరోపించారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో లోకో మోటివ్ పీఓహెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని డిమాండ్ చేశారు. రైల్వే డివిజన్, పీఓహెచ్ వర్క్‌షాప్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవ కాశాలు వస్తాయని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలన

కురవి, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయం పక్కన నిర్మిస్తున్న డబుల్ బెడ్ ఇండ్లను ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదివారం పరిశీలించా రు. నూతనంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పక్కన ఆలయం కైలాస భవన స్థలాన్ని చూశారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, ఎర్ర నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. Contact: 9949912347, 999896 12347, 63025 53816.
NTW-332462

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

బీసీలను ఎదగనివ్వరా?

పెద్దవంగర : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసేలా పాలన సాగిస్తున్నది. బీసీలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నది. కులగణన లెక్కలు చూపిస్తుంటే బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్తారు.

– అనపురం రాజు,
మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ యూత్ నాయకుడు

బీసీలను అణగదొక్కే కుట్ర

పెద్దవంగర : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే నివేదికలో బీసీలను అణగదొక్కాలనే కుట్ర బయటపడింది. ఈ సర్వే పూర్తిగా అసమ గ్రంగా ఉంది. బీసీల జనాభా ఏవిధంగా తగ్గిందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కులగణన నివేదిక ఒప్పుకోం. ప్రభుత్వం మరోసారి పారదర్శ కంగా బీసీల కులగణన చేసి చట్టబద్ధత కల్పించాలి. బీసీ రిజర్వేషన్లు 50శాతానికి పెంచిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

– శ్రీరాం జ్యోతిర్మయి,
మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకురాలు

కాంగ్రెస్‌పై బీసీల ఆగ్రహం

సర్వేలో బీసీల సంఖ్య తక్కువ చూపడంపై మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. సర్వే నివేదికలో బీసీల సంఖ్య తక్కువగా చూపడంపై మండిపడుతున్నారు. బీసీల సంఖ్య ఎలా తగ్గిందో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పా లని నిలదీస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల రిజర్వేష న్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. రి సర్వే చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అంటున్నారు.

బీసీల సంఖ్య ఎలా తగ్గిందో చెప్పాలి?

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో అసంపూర్తి సమాచారం ఉంది. గతంలో తక్కువ సంఖ్యలో ఉన్న అగ్రవర్ణాల సంఖ్య పెరిగి నప్పుడు, బీసీల సంఖ్య ఎలా తగ్గుతుందో సమా ధానం చెప్పాలి? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజ ర్వేషన్ స్థానాలు పెంచాలి. మళ్లీ సర్వే చేసి బీసీలకు న్యాయం చేయాలి.

– కళ్లెపు సతీశ్ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు, గొల్లచర్ల

ఎందరు ఉన్నరో చెప్పలేదు

కురవి: బీసీలకు అదిచేస్తాం.. ఇది చేస్తాం అంటూ ఎన్నికలప్పుడు ఊ దరగొట్టుడు. ఆతర్వాత ఉసూరుమనిపించుడు కాంగ్రెస్ నైజం. అగ్రవ ర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పెంపుదల కోసమే రేవంత్‌రెడ్డి ఈ సర్వే చేసి బీసీల సంఖ్య తక్కువ చూపాడు. సర్వే చేసి ఏ కులంవారు ఎందరు ఉన్నారో చెప్పకుండా దాటవేయడం తప్పు. జనాభా కూడా తక్కువ చూపారు. కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.. 42శాతం రిజర్వేషన్ బిల్లు పాస్‌చేసి కేంద్రానికి పంపాలి.

– తోట లాలయ్య, రాజోలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ మరిపెడ ఆత్మ చైర్మన్, ముదిరాజ్ కులస్తుడు

42శాతానికి పెంచకుంటే ఉద్యమిస్తాం

నర్సింహులపేట: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీలకు మోసం చేసింది. కేసీఆర్ ప్రభుత్వంలో ఇంటింటి సర్వేలో 56శాతానికిపైగా ఉన్న బీసీలను 46.2శాతంగా ఎలా చూపిస్తారు? రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని నామమా త్రంగా సర్వే చేసింది. 42శాతానికి పెంచ కుంటే ఉద్యమిస్తాం. విద్య, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వే షన్లు కల్పించాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలే. బీసీలకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలి.

– మైదం దేవేందర్,
పీఏసీఎస్ మాజీ చైర్మన్, నర్సింహులపేట

కాంగ్రెస్‌కు అబద్ధాలు అలవాటే..

పెద్దవంగర: అబద్ధాలు చెప్పడం.. ప్రజ లను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమాగం సర్వే చేసి తప్పుడు లెక్కలు చూపింది. ఇప్పటికే బీసీలను 6శాతం తగ్గించారు. కేంద్ర ప్రభుత్వాన్ని 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయలేదు. ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలి.

– కూతురు అనుదీప్, బీసీ సంఘ జిల్లా యువజన నాయకుడు

పనిచేయని నిఘా నేత్రాలు

- జోరుగా అక్రమ దందాలు
- సీసీ కెమెరాలు మరమ్మతు చేస్తే పూర్తి కట్టడి సాధ్యం

కొమ్ములవంచలో పనిచేయని సీసీ కెమెరా

నర్సింహులపేట, ఫిబ్రవరి 9: నేరాల నియంత్రణకు పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. వాటి నిర్వహణలో అధికారులు అలసత్వం వహిం చడంతో పాడైపోయాయి. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం స్టేజీ, ఫకీరతండా, జయపురం, కొమ్ముల వంచలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడంలేదు. ఇటీవల మండల కేంద్రంలో ఓ ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు అపహరించారు. రాత్రి వేళల్లో ఇసుక, బెల్లం రవాణా జోరుగా సాగుతోందని ప్రజలు అంటున్నారు. ఓ వైపు పోలీసులు, రెవెన్యూ అధికారులు బెల్లం, ఇసుక రవాణా కట్టడికి చర్యలు తీసుకుంటున్నా సీసీ కెమెరాలు లేక పూర్తిస్థా యిలో నివారించలేకపోతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- ముగిసిన గోర్ కబడ్డీ పోటీలు

కబడ్డీ ఆడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు, ఫిబ్రవరి 9: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తా యని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలం లోని ఉగ్గంపల్లికి చెందిన ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని రెండు రోజులపాటు గోర్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. గోర్ క్రీడాకారులతో రెడ్యానాయక్ కబడ్డీ ఆడి ఉత్సాహ పరిచారు. బాలుర కబడ్డీ లీగ్ మ్యాచ్‌లో నర్సింహుల పేట ప్రథమ, జయ్యారం ద్వితీయ స్థానం, బాలికల జట్టులో మరిపెడ ప్రథమ, జయ్యారం ద్వితీయస్థా నంలో నిలిచాయి. విజేతలైన జట్లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవా లన్నారు. డిప్యూటీ సెక్రటరీ (ట్రైబల్ వెల్ఫేర్) వెంకన్న, ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఉన్నారు.

కెనాల్ పరిశీలించిన ఎమ్మెల్యే

కేసముద్రం, ఫిబ్రవరి 9: మండ లంలోని డీబీఎం-48 కెనాల్‌ను ఎమ్మెల్యే మురళీనాయక్ ఆదివారం పరిశీలించారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని కోరుతూ మండ లంలో పెనుగొండ, అర్పనపల్లి, ఉప్పరపల్లి, కాట్రపల్లి రైతులు పలు మార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇరిగేషన్ అధికారులతో కలిసి కెనాల్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. చెరు వులకు నీటిని విడుదల చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవ సరం లేదన్నారు. కాల్వలో ఉన్న పూటికమట్టిని తొలగిస్తామని చెప్పారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, చిలువేరు సమ్మయ్యగౌడ్, గుగులోత్ దస్రూనా యక్, బండారు వెంకన్న, రావుల మురళి, దామరకొండ ప్రవీణ్‌కు మార్, నవాజ్, బానోత్ చిన్న వెంకన్న ఉన్నారు.

కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పరామర్శ

భూక్య లక్ష్మి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

కురవి/ మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 9: మాజీ మంత్రి, శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్ సత్య వతి రాథోడ్ ఆదివారం మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శిం చారు. కాకులబోడు తండా గ్రామ పంచాయతీ పరిధి కీమాతండాలో మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూనాయక్ మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మృతిచెందగా చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆ ర్ఎస్ నాయకులు బోడ శ్రీను, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, సురేష్, వీరన్న, బొమ్మకంటి వెంకట్ గౌడ్, కిషన్ పాల్గొన్నారు. కాగా, మానుకోట మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామానికి చెందిన చుక్క శ్రీను, వాణి దంపతుల కుమా రుడు డాక్టర్ శ్రీచరణ్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతిచెందగా ఆదివారం ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బోడ శ్రీను, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

సీటు కోసం యువకుల ఘర్షణ

పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న గొడవ

తొర్రూరు, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం మహిళల మధ్య గొడవలు జరుగుతుండగా, తాజాగా పురుష ప్రయాణికులు గొడవ పడ్డారు. ఈ ఘటన తొర్రూరు బస్టాండ్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. ఫ్రీ జర్నీతో మహి ళలు పెద్ద సంఖ్యలో కూర్చుంటుండగా పురు షులకు సీట్లు ఉండటంలేదు. పేరం నాగరాజు తొర్రూరు నుంచి జగద్గిరి గుట్ట వెళ్లేందుకు రాత్రి 7.30గంటలకు బస్టాండ్‌లో చివరి బస్సు ఎక్కాడు. సీటు కోసం బానోత్ సతీష్, మరో ఇద్దరు స్నేహితులతో కలిసి నాగరా జుతో గొడవకు దిగారు. మాట మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. పరిస్థితి తీవ్రమవు తుండటంతో నాగరాజు 100కు డయల్ చేయగా పోలీసులు చేరుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గొడవ పోలీస్ స్టేషన్ వరకు పోవ డంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

సుధాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

కురవి, ఫిబ్రవరి 9: మండలం లోని నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి శనివారం గుండెపోటుతో మృతిచెందిన విష యం తెలుసుకున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ ఆదివారం చిత్ర పటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు. సుధాకర్‌రెడ్డి కుమా రుడు రాజేశ్, రాహుల్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది రచనారెడ్డిని పరామర్శిం చారు. నేరడ శివారు కాకులబోడుతండా లో తల్లి లక్ష్మి మృతిచెందగా మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్‌ను పరామర్శించారు. మహ బూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్, కురవి ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, గార్లపాటి వెంకటరెడ్డి, గొల్లపల్లి రజనీ కాంత్, బండి శ్రీనివాస్, బండి మల్లయ్య, దయ్యాల శ్రీధర్, శ్యామల శ్రీనివాస్, బాలు హన్, కొర్ని అనిల్, ఆంగోత్ సురేష్, లక్ష్మణ్ నాయక్, నాగేందర్, ఇరుగు శ్రీను, రామ్మూర్తి, చంద్రారెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

మాట్లాడుతున్న పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ

నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 9 : జిల్లాలో టీఎస్ పీఆర్‌టీయూ ఆవి ర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. మహబూబాబాద్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారా యణ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భూక్య రామోజీనాయక్, గీత, ఉమాదేవి, వెంకటరెడ్డి, సునీత, నాగ రాజు, మంగీలాల్ పాల్గొన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో పీఆ ర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మండల అధ్యక్షుడు గంగి శెట్టి రమేశ్‌కుమార్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు యాకుబ్‌పాషా, కొక్కుల శ్రీధర్, కంజీర శ్రీను, జాటోత్ రమేశ్, మండల బాధ్యులు పల్లె రజిత, మాటేటి ఉమారాణి, మాధవపెద్ది వాణి, తొర్రూరు మండల బాధ్యులు ముత్తులింగం అశోక్ పాల్గొన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాగిరి చంద్ర శేఖర్ జెండా ఆవిష్కరించారు. సీనియర్ సభ్యులు చీకటి వెంకన్న, కాంసాని అంతిరెడ్డిని సన్మానించారు. మధుకర్‌రెడ్డి, కృష్ణ, రాము, శంక రయ్య, మహిపాల్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకల్లో మండల అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి జెండా ఆవిష్కరించారు. సీనియర్ పీఆర్టీయూ లీడర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గొట్టిముక్కుల యాకుబ్‌రెడ్డిని పూలమాల శాలువతో ఘనంగా సత్కరించారు. పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్, ఫణీంద్ర, లింగారెడ్డి పాల్గొన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో పీఆర్టీయూ జెండాను మండల శాఖ అధ్యక్షుడు జినుగ విప్లవ్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్టీయూ వ్యవస్థాపకులు శ్యామల యాదగిరికి నివాళులు అర్పించారు. పీఆ ర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు భాస్కరాచారి, కమలాకర స్వామిని ఘనంగా సత్కరించారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణు మాధ వరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనాలు

డోర్నకల్, ఫిబ్రవరి 9: జిల్లాలో పలుచోట్ల పూర్వ విద్యార్థుల సమ్మే ళనాలు ఆదివారం అపూర్వంగా జరిగాయి. డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ 1989-1990 విద్యా సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ జడ్పీహెచ్ ఎస్‌లో కలుసుకున్నారు. నాటి టీచర్లు సీతారాంబాబు, కుమారస్వామి, వెంకటరమణ, లక్ష్మణచారి, శ్రీనివాసరావును మెమొంటో అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు మీగడ లింగయ్య, చావ పిచ్చయ్య, బడేటి శ్రీనివాస్, వినోద్, రాము, శ్రీనివాస్, వెంకన్న, ఉపేందర్, సుభద్ర, కవిత, శైలెజా, జానకీ పాల్గొన్నారు.

కంబాలపల్లిలో..

మహబూబాబాద్ రూరల్: మహాత్మాగాంధీ మెమోరియల్ స్కూల్ కంబాలపల్లికి చెందిన 1995-96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. గురువులు భిక్షపతి, సోమకృష్ణారెడ్డి, రామసహాయం శ్రీధర్‌రెడ్డి, టీచర్లను ఘనంగా సన్మానించారు. ప్రసాద్, భాస్కర్, కిషన్, ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశా లకు చెందిన 1999-20 పదోతరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకోగా ఒకరినొకరు పలురించు కొని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు గురువులు వెంకటరెడ్డి, ప్రభాకర్, వీరన్న, రఘును సన్మానించారు.



డోర్నకల్: సమ్మేళనంలో జడ్పీహెచ్ఎస్ 1989-1990 బ్యాచ్ విద్యార్థులు



మహబూబాబాద్ రూరల్: గురువులను సన్మానం

బయ్యారం: 1999-20 బ్యాచ్ పూర్వవిద్యార్థులు

'కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు'

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 9 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తోందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పల్లి రవి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 28న ఢిల్లీలో జరిగే మాస్‌లైన్ సదస్సు కరపత్రాలు ఆవిష్క రించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగి పోతున్న మతో న్మాదం, ఫెడరల్ స్ఫూర్తికి అపారనష్టంపై ఈ సదస్సు నిర్వహించ నున్నట్లు తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనలో నిరుద్యోగం, పేద రికం విపరీతంగా పెరిగిందన్నారు. బిల్లకంటి సూర్యం, రంగయ్య, యాకయ్య, రాజు, వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

తొర్రూరు, ఫిబ్రవరి 9: ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీకటాయపాలెంకు చెందిన సైదులు సోమారంలో శుభకార్యానికి వెళ్లి తిరిగి తొర్రూ రుకు బైక్‌పై బయల్దేరాడు. ఆర్టీసీ హనుమకొండ డిపో బస్సు గుర్తూరు నుంచి అన్నారం వెళ్తూ ఢీకొట్టది. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా, భార్య స్వల్ప గాయాలతో బయటపడింది. సైదు లును 108లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికి త్సపొందుతున్నారు.

పహాణీ ఉన్నా పట్టా ఇవ్వడంలేదు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై బాధితుడి ఆవేదన

తండ్రి పేర ఉన్న పహాణీ చూపుతున్న శ్రీనివాస్

కేసముద్రం, ఫిబ్రవరి 9: తండ్రి పేర ఉన్న 20 గుంటల భూమికి పహాణీ ఉన్నా, రెవెన్యూ అధికారులు పట్టా పాస్‌పుస్తకం ఇవ్వడంలేదని మండలంలోని ఇంటికన్నే గ్రామానికి చెందిన వల్లెపు శ్రీనివాస్ వాపోయా డు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇంటికన్నే గ్రామంలో వల్లెపు శ్రీనివాస్ తండ్రి కనకయ్య పేర 368/1లో 20గుం టల భూమి ఉంది. తండ్రి 1987లో చనిపోయాడు. శ్రీనివాస్ కొన్నేళ్ల క్రితం వరంగల్ పట్టణానికి వలస వెళ్లారు. 2018లో కొత్త పాస్ పుస్తకం ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోరగా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. గత ఏడాది జూలైలో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకువచ్చి తండ్రి పేర ఉన్న 20గుంటల భూమికి పట్టా ఇవ్వాలని కోరాడు. అధికారులు పట్టించుకోలేదు. భూమి చదును చేస్తుండగా రెవెన్యూ అధికారులు వచ్చి పనులు నిలిపివేశారు. హద్దులు నిర్ణయించేందుకు మీ సేవలో టీ పన్ (రుసుము) చెల్లించాలని సూచించగా, ఆరు నెలల క్రితమే రశీదు అధికారులకు ఇచ్చాడు. కానీ ఇప్పటివరకు అధికారులు ఎవరూ స్పందించడం లేదు. వెంటనే స్పందించి ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి, పట్టా పాస్‌పుస్తకం ఇవ్వాలని కోరాడు.

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

గూడూరు, ఫిబ్రవరి 9: మాజీ ఎంపీ టీసీ, బీఆర్ఎస్ నాయకుడు గుండెపోటుతో ఆదివారం ఉదయం మృతిచెందారు. మండలంలోని తీగల వేణికి చెందిన ధారావత్ కీర్యానాయక్(55) ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకుడిగా చేశారు. శనివారం సాయంత్రం భోజనం చేసి పడు కున్నాడు. ఆదివారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో నిద్రలోనే చనిపోయాడు. భార్య, కుమార్తె, ఇద్ద